RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 ఆదివారం 20 అక్టోబర్ 2024

Digital Edition

## ప్రజారోగ్యం పై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని ప్రజారోగ్యం మీద చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందని, ఇందుకు విజయనగరం జిల్లా గుర్ల మండలంలో ప్రబలిన అతిసార ఘటనలే ప్రత్యక్ష ఉదాహరణగాపేర్కొన్నారు.ఘటనలో 11 మంది చనిపోయినా, వందల సంఖ్యలో బాధితులున్నా చంద్రబాబు ప్రభుత్వం నిద్ర వీడడంలేదని మండిపడ్డారు. సమీపంలోనే ఉన్న విజయనగరం,విశాఖపట్నంల్లో మంచి ఆస్పత్రులు ఉన్నాయని, అయినా సరే స్థానిక పాఠశాలలోని బెంచీలమీద చికిత్స అందించడం దారుణమని అన్నారు.నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు వైఎస్ జగన్. లిక్కర్, ఇసుక స్కామ్లో నిండామునిగిపోయినప్రభుత్వ పెద్దలు ప్రజల కష్టాలను గాలికొదిలేశారని విమర్శించారు. ఇప్పటికే 104, 108 వ్యవస్థలు దెబ్బతిన్నాయని, బాబు వచ్చాక వీరికి సరిగా జీతాలు కూడా రావడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందని, దాదాపు రూ.1800 కోట్ల బకాయిలు గత మార్చినుంచి పెండింగ్లో పెట్టారని దుయ్యబట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ కి అప్పగించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ ఇప్పటి పరిస్థితికి కేటీఆర్ అహంకారమే కారణమని సంచలన కామెంట్స్ చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. కాంగ్రెస్, బీజేపీ ఎప్పటికీ ఒకటి కాదు. అసలు దోస్తీ.. కాంగ్రెస్, కేసీఆర్ మధ్యే ఉందన్నారు. వీరి మధ్య స్నేహం లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్.. హర్యానా, కశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీదే. కేటీఆర్ అహంకారమే బీఆర్ఎస్ ఈ పరిస్థితికి కారణం. కేటీఆర్ అహంకారపూరిత మాటల వలనే బీఆర్ఎస్ ఓటమికి కారణం. కేటీఆర్ వల్లే కేసీఆర్ సర్వనాశనం అయ్యారు. ఇప్పుడు మళ్లీ అదే అహంకారంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడుకాంగ్రెస్, బీజేపీ ఒకటి కానే కాదు. దోస్తానంటే ఫోన్లలో మాట్లాడుకుంటారు మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వరు. అసలు దోస్తాన్ కేసీఆర్, కాంగ్రెస్ మధ్యనే ఉంది. హర్యానా, కశ్మీర్ ఎన్నికల్లో కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీకి డబ్బు పంపింది వాస్తవం కాదా కేటీఆర్?. డబ్బుల సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీతో లాలూచీ పడ్డది వాస్తవమా కాదా కేటీఆర్ చెప్పాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ టాపింగ్, కాళేశ్వరం ఏమయ్యాయి? లేకపోతే ఫోన్ టాపింగ్, కాళేశ్వరం ఏమయ్యాయి?. విచారణలుఫోన్ ట్యాపింగ్లో ఉన్న రిపోర్టు ప్రకారం కనీసం కేసీఆర్కు 41 సీఆర్పీసీ నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదు?. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. లాలూచీ రాజకీయాలు చేస్తున్నాయి అనే దానికి నిదర్శనం ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అంటూ కామెంట్స్ చేశారు.



## గ్రూప్-1 గురించి ఏం తెలుసు...!

మన సాక్షి గొంతుక డెస్క్ కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆయనకు పేపర్ లీకులు తప్ప.. గ్రూప్-1 గురించి ఏం తెలుసు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్ కలిసి డ్రామాలు ఆడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా వెళ్లిన మా నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, దాసోజు శ్రవణ్ను పోలీసులు అరెస్టు చేశారు.. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.. ప్రజా పాలన అని ఫోజులు కొట్టిన రేవంత్ రెడ్డి ఈ నిర్బంధం ఎందుకు తీసుకొచ్చావ్..? చర్చలు జరిపేందుకు ఎందుకు భయపడుతున్నవ్. మా నాయకులను అరెస్టు చేసి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నవ్.. నీ దోస్తు బండి సంజయ్ను బ్రహ్మాండంగా అక్కడికి పంపించావు. సకల రాచమర్యాదలతో సీఆర్పీఎఫ్ బలగాలను పెట్టి ఆయనను అక్కడికి పంపుతవ్. అదే మా నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలిస్తావు. ఇకనైనా సిగ్గు, బుద్ధి తెచ్చుకోని గ్రూప్-1 అభ్యర్థులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించండి అని కేటీఆర్ కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన మంత్రి వర్గం కూల్చేస్తున్నారు.. ఐదేండ్లు ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి అని సీఎం తరపున బండి సంజయ్ మాట్లాడారు. ఇవాళ ఈ శిఖండి రాజకీయంలో భాగంగా బండి సంజయ్ను ముందరపెట్టి గ్రూప్-1 అభ్యర్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. బండి సంజయ్ పరీక్ష రాసేది ఉందా..? అసలు ఆయన ఏమైనా చదువుకున్నాడా..? గ్రూప్-1 అభ్యర్థులను ఓ పది మందిని పిలిచి వారి వాదనలు వినండి. న్యాయం ఉందంటే వెంటనే వాయిదా వేయండి. బండి సంజయ్ వల్ల ఏం కాదు అన్నారు.



## హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



మన సాక్షి గొంతుక డెస్క్ఆక్రమణలకు పాల్పడిన బడా బాబులకు హైడ్రా ఓ భూతం, ప్రభుత్వ భూములను, నాలాలు, చెరువులను ఆక్రమించి పెద్ద పెద్ద భవంతులు కట్టినోళ్లపై హైడ్రా ఓ అంకుశం, మదపుటేనుగులను అణచటానికి ఈ హైడ్రా అంకుశంలా పనిచేస్తుంది. కొందరు దీన్ని అడ్డుకోవాలని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు" అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ చార్మినార్ వద్ద శనివారం రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.రాష్ట్ర ఆర్థిక మూలలను దెబ్బ తీయాలని కొంతమంది కుట్ర చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు.. అండగా ఉంటానని హామీ ఇస్తున్నా అని సీఎం స్పష్టం చేశారు. "మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు, అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు"అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీలో మగ్గిపోతున్న పేదలకు ఇండ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం జనాన్ని గుండెల్లో పెట్టుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు గుండెలు బాదుకుంటున్నారని విమర్శించారు.ఈ బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు. అక్కడికి ఇక్కడికి కాదు.. జన్వాడ ఫామ్ హౌస్కు పోదాం పదా, గుల్జాపూర్ నాలాను ఆక్రమించి కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా?, ఈ ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే ఇక్కడ వీళ్లు డ్రామాలు ఆడుతున్నారు,హరీశ్.. నీలాంటి చెప్పులు మోసే వారు కాదు.. ఫామ్ హౌస్లో పడుకున్న వాళ్లను రమ్మను నేను వస్తా. అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నా ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డ రోజులు మర్చిపోయావా?, ఫామ్ హౌసులు కాపాడుకునేందుకే ఈ బిల్లా రంగాల దొంగ ఏడ్పులు అని నిలదీశారు.మూసీ పునరుజ్జీవనం వేరు%ొ% హైడ్రా వేరు. మూసీలో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాలాల పునరుద్ధరణ, చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రాను తీసుకువచ్చాం, బీఆర్ఎస్ వాళ్ల తాపత్రయం అంతా.. వాళ్లఆస్తులుకాపాడుకునేందుకే .. అక్కడికి ఇక్కడికి కాదు%ొా% ఎప్పుడైనా ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ల వద్దకు ఎప్పుడు రావాలో హరీశ్ చెప్పాలి. హరీశ్, కేటీఆర్ ఫామ్ హౌస్ ల విషయంపై అఖిలపక్షం పిలుద్దాం.. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేలుద్దాం.. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనానా వెళదాం అని సీఎం రేవంత్ సవాళ్లపై సవాళ్లు విసిరారు.

## రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్డీఏ పనుల ద్వారా రాజధాని పనులను ఆయన ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017లో రూ. 160 కోట్లతో ఎనిమిది అంతస్తుల సీఆర్డీఏ కార్యాలయ పనులను ప్రారంభించారు. ఆ పనులు మధ్యలో ఆగిపోయాయి.ఇప్పుడు సీఆర్డీఏ కార్యాలయం నుంచే పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం వద్ద పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడ చంద్రబాబు పూజలు నిర్వహించారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 అంతస్తులతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. అదనంగా ల్యాండ్ స్కేపింగ్, పార్కింగ్ కు 2.51 ఎకరాలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ బిల్డింగ్ లో ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్ లో ఉన్నాయి.



# పత్తాలేని రైతు భరోసా ...

## అప్పుల పాలవుతున్న రైతన్న...

### బీఆర్ఎస్ పార్టీ కేశిరెడ్డి పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం

రైతులకు రైతు భరోసా పథకం కింద అందించే పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని, తద్వారా రైతులు అప్పుల పాలవుతున్నారని కేసిరెడ్డి పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతు సంక్షమమే ధ్యేయంగా రైతుబంధు రూపంలో పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 5 వేలను అందించి అన్నదాతలను ఆదుకుందని తెలిపారు. రైతుల కష్టాలను గుర్తించి పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

# ద్విచక్ర వాహనాలపై రేషన్ బియ్యం తరలింపు

### అక్రమార్కులను పట్టుకుని అరెస్టు చేసిన పోలీసులు



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంతెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేదలకు అందించే పిడిఎస్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బచ్చన్నపేట పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై హమీద్ తెలిపిన వివరాల ప్రకారం... బచ్చన్నపేట మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరి వ్యక్తుల నుండి 1.50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని తెలిపారు. యాదాద్రి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెం కు చెందిన భూక్యా నగేష్, మూడవత్ దుర్గా ప్రసాద్ ల పై కేసు నమోదు చేశామన్నారు. రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమంగా పిడిఎస్ బియ్యం ను కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వారి పై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బాల్యవివాహాలపైన అశ్రీత ఎన్జిఓ ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోఅశ్రీత ఎన్జిఓ కోఆర్డినేటర్ మాదవి రెడ్డి, కోఆర్డినేటర్ పర్వతాలు, దశరథ్, కమ్యూనిటీ సోషల్ వర్కర్, జి రాధికా, కమ్యూనిటీ సోషల్ వర్కర్,,ఆధ్వర్యంలో, ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్, పోలీస్ సహకారంతో, బాల్య వివాహాలు బాల కార్మికుల నిర్మూలన కార్యక్రమం శంషాబాద్ లో శనివారం ఉదయం, అంబేద్కర్ చౌరస్తాలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా భవనం నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు, ప్రభు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నరగిరి, యాదగిరి, తదితరులు పాల్గొనిమాట్లాడారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ. బాల్యవివాహాలు మరియు బాల కార్మికుల నిర్మూలనపై కొన్ని కీలక సూచనలు చేస్తూ, ఈ సమస్యలను పరిష్కరించడానికి సమాజంలో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయన చేసిన ముఖ్యాంశాలు:1. బాల్యవివాహాలపైన సూచనలు:బాల్యవివాహాల నిషేధం: 2006 చట్టం ప్రకారం 18 ఏళ్లు కంటే తక్కువ వయసు ఉన్న బాలికలు మరియు 21 ఏళ్లు లోపు ఉన్న బాలురు వివాహం చేసుకోవడం నేరమని పర్వతాలు గుర్తు చేశారు.దుష్ప్రభావాలు: బాల్యవివాహాలు పిల్లల ఆర్థిక, సామాజిక, మరియు ఆరోగ్య పరిస్థితులను దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు.అవగాహన కార్యక్రమాలు: గ్రామీణ మరియు పల్లె ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం పెంచాలన్నారు.విద్య ప్రాధాన్యత: బాలికలు విద్య ద్వారా తమ భవిష్యత్తు మెరుగుపరచుకోవాలన్నారు. పెళ్లికి బదులు పిల్లల ఆరోగ్య సంరక్షణ మరియు విద్యను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.2. బాల కార్మికులపై సూచనలుబాల కార్మిక నిషేధం: 1986 చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలు శారీరక శ్రమలో పాల్గొనడం నిషేధమని పర్వతాలు గుర్తుచేశారు.విద్య మరియు ఉపాధి శిక్షణ: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరమని అన్నారు. అలాగే, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అవకాశాలు కల్పించాలని సూచించారు.కఠిన చట్టాల అమలు: చట్ట ఉల్లంఘనకారులపై కఠిన శిక్షలు విధించి, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ విధంగా, పర్వతాలు బాల్యవివాహాలు మరియు బాల కార్మిక వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో ఈ సమస్యలపై అవగాహన పెంపొందించాలని కోరారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంరైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని , కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. శనివారం జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం, కొడవటూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకట చారి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర అందిస్తూ ఏ గ్రేడ్ కు 2320, బి గ్రేడ్ కు 2300 ,సన్న రకం వడ్లకు 2800 ప్రభుత్వం నిర్ణయించిందని, దళారులకు వడ్లు అమ్మవద్దని, కొనుగోలు సెంటర్ లో వడ్లు అమ్ముకోవాలని, 48 గంటలలో డబ్బులు అకౌంట్ లో పడతాయని తెలియజేశారు. డి ఆర్ డి ఏ అడిషనల్ డి ఆర్ డి ఓ బోనగిరి శ్రీనివాస్ , డిపిఎం వినత, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ , ఏపిఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి, ఈదుల కంటి ప్రతాప్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎండి మసూద్,అల్వాల ఎల్లయ్య, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఎద్దు హరీష్, జ్యోతి భాస్కర్, నీల రమేష్, మట్టి బాలరాజు, కృష్ణవేణి సీసీ లు సత్యనారాయణ విజయలక్ష్మి ,తిరుపతమ్మ, నరసింహులు, పంచాయతీ కార్యదర్శి రూప చైతన్య కొనుగోలు కమిటీ నిర్వాహకులు గంగం వాని బండ నిర్మల మహేశ్వరి మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ , సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధిపాపన్నపేట : దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినుతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాతను హై కోర్టు జడ్జి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. వారు ఏడుపాయలకు చేరుకోగానే మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ఎస్పీ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం హరిత హోటల్లో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారుఅనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మలు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మెదక్ జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, జనరల్ సెక్రటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి, రవి గౌడ్, జిల్లా పాలన యంత్రాంగం, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.”



# నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



### మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ నియోజకవర్గం బచ్చన్న పేట మండలం వివిఎస్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు, నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియ చిట్టి బాబు భార్య కాలియ శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం అక్కడికి చేరుకొని శాంతమ్మ చిత్రపటానికి పూలు చల్లి నివాళు లు అర్పించారు. అనంతరం కాలియ బాబుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు..అనంతరం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు వడ్డేపల్లి మూషిని రాజు, కోనేటి స్వామి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణంరాజు,మాజీ,వైసీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల ఇండస్ట్రీస్ అధినేత చల్లా శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# రాజీనామా చేయాలి.

### మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లాబచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ లు మాట్లాడుతూ గతంలో ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులకు రెండు పంటలకు రైతు బంధు పథకం ఇవ్వడం జరుగుతుంది మూడు పంటలకు ఎందుకు ఇవ్వరు అన్ని మాట్లాడం జరిగింది. అప్పటి మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి మరియు గందమల్ల నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్ పంటకు రైతు భరోసా ఇవ్వలేం అనడం చాలా విడ్డూరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అప్పటి రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పటి ఏ సీజన్లో కూడా రైతు బంధు రైతు బీమా పథకం ఆపలేదు అని అన్నారు.



## హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చిట్టిపోలు యశ్వంత్

మన సాక్షి గొంతుక న్యూస్
ప్రతినిధి నక్కల లింగారెడ్డి
నాగార్జున సాగర్ నియోజకవర్గం





నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గా బాధ్యతలు స్వీకరించిన,వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్, చిట్టిపోలు యశ్వంత్ కి హార్దిక శుభాకాంక్షలు. రెవ రెండ్: దుబ్బ డేవిడ్ రాజు, బేతని ప్రార్థన మందిరం. సాయి ప్రతాప్ నగర్ (హాలియా మున్సిపాలిటీ )

# శంషాబాద్‌లో అశ్రిత ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్‌లో అశ్రిత ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పర్వతాలు, సోషల్ వర్కర్లు దశరథ్, జీ రాధికలు పాల్గొన్నారు.ముఖ్య సందేశాలు:1. సమాజంలో అవగాహన: మాధవి రెడ్డి బాల్య వివాహాలు మరియు బాల కార్మికుల నిర్మూలనపై సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిపిఐ పార్టీ ద్వారా ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పర్వతాలు తెలిపారు.2. సామాజిక బాధ్యత: భవన కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రభువు ముదిరాజ్, సిపిఐ సీనియర్ నాయకులు యాదగిరి లాంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ సమస్యలపై చర్చించారు. జీ. రాధిక పిల్లల హక్కులను రక్షించి, వారికి విద్యకు ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.3. ప్రభుత్వ సహాయం: ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చని మాధవి రెడ్డి తెలిపారు.4. పోలీసుల సూచనలు: శంషాబాద్ ఆర్జీఐ పోలీసులు బాల్య వివాహాలు లేదా బాల కార్మికత విషయాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మొత్తంగా, ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచి, పిల్లల భవిష్యత్తును కాపాడడంపై దృష్టి పెట్టడం జరిగింది.





### జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన

## వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

### టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిగిన దాడిని టీ జే యూ మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు,జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని వారిని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



## త్రిఫ్ట్ ఫండ్ కు చేనేత రుణాలకు ముడి పెట్టవద్దు

రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత
అక్టోబర్19 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)



మండల కేంద్రంలో రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని కోరారు . చేనేత కార్మికుల దుర్భర పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికితీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే 2017 నుండి ఉన్నటువంటి చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మరియు చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్స్ మాఫీ చేయడం జరిగింది అని వాటి మార్గ దర్శకాలు ఇంకా బ్యాంకులకు రావలసి ఉన్నదని అన్నారు . గత మూడు సంవత్సరాలుగాచేనేత కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ స్కీం లో తమ వంతు వాటా జమ చేసుకోవడం జరిగింది.వాటి కాలపరిమితి ఈ సెప్టెంబర్ తో ముగియడంతో అట్టి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుండడంతోఇదే అదనుగా భావించి బ్యాంక్ అధికారులు చేనేత కార్మికుల వ్యక్తి గత రుణాలను వారికి వచ్చే త్రిఫ్ట్ ఫండ్ నిధుల నుండి తీసుకుంటామని చెబుతున్నారని ఇది మంచి పద్ధతి కాదు అని దీనిని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు . రాష్ట్ర చేనేత కార్మికుల పక్షాన బ్యాంక్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు ఎవరి దగ్గర కూడా పాత బకాయిలను త్రిఫ్ట్ ఫండ్ లో నుంచి తీసుకోవద్దని కోరారు . రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి బ్యాంక్ అధికారులతో మాట్లాడి చేనేత కార్మికుల త్రిఫ్ట దబ్బులు వారి చేతికి అందేటట్టు చేయాలని కోరారు . ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరారు . త్రిఫ్ట పథకాన్ని యధావిధిగా దీపావళి పండుగ రోజు నుంచి కొనసాగించేందుకు అధికారులకు ఆదేశాలు కూడ జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .

## నల్లగొండ జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**
నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో శనివారం జరిగిన డివిజన్ పోటీల్లో మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి మనోహర్ ప్రతిభ కనబరిచి వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఆదివారం నిర్వహించే ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికలో పాల్గొననున్నాడు. ప్రతిభా కనబరిచి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైన మనోహర్ ను కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, వార్డెన్ సయ్యద్ మియా, పిటి శ్రీనులు అభినందించారు.



### చిందు యక్షగాన కళాకారులను

## మరిచిన ప్రభుత్వం

### కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న వైనం

మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో చిందు యక్షగాన కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న చిందు యక్షగానకలను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో యక్షగాన కలలకు పెద్దపీట వేశారు,తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు మారుతాయి అని ఆశతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు నిరాశే మిగిలింది,తాతల కాలం నుండి కలలేనమ్ముకొని జీవిస్తున్న యక్షగాన కాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుంది, వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేదు ఉండడానికి ఇండ్లు కూడా సరిగ్గా లేవు ఉద్యోగాలు లేవు రిజర్వేషన్ లో గుర్తింపు లేదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర సర్వే చేయించి సరైన నిర్ణయం తీసుకొని సమషిత స్థానం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు,అనంతరం నూతనంగా మండల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గడ్డం రామ నరసయ్య ఉపాధ్యక్షులుగా గడ్డం ధనంజయ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు గౌరవ అధ్యక్షులుగా గడ్డం రాజలింగం వెంకటయ్య చంద్రమౌళి నరేందర్ శ్యామసుందర్ రాంబాబు నరేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సుదర్శనం యాదగిరి,స్వామి,వెంకటాద్రి, ముత్తిలింగం,నాగభూషణం రాములు,సుధాకర్,వెంకట రాములు,శ్రీనివాస్,బిక్షపతి, చక్రపాణి,నరేష్,నాగేష్,గణేష్, మహేష్,ప్రవీణ్,రమేష్, అమరేందర్,మోహన్ బాబు, సాయికుమార్,శౌరి తదితరులు పాల్గొన్నారు,



## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వెంటనే జరపాలి

### : టిపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్

మన సాక్షి గొంతుక / రాజేంద్రనగర్ ప్రతినిధి
ఎస్సీ ఉపకులాల వర్గీకరణను వెంటనే పూర్తి చేయాలని టిపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలిసిన నరేందర్, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పూర్తికాకపోతే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని సూచించారు.రాహుల్ గాంధీకి సమర్పించిన వినతి పత్రంలో, ఉపకులాల వర్గీకరణ వల్ల ఎస్సీ సంఘానికి చెందిన పలు వర్గాలకు సమానమైన ప్రయోజనాలు అందుతాయని, ఇందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.నరేందర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్టుగా, "దేశవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ లేని కారణంగా అర్హులైన ఎందరో ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. రిజర్వేషన్లు అందరికీ సమానంగా లభించాలి, అప్పుడు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్లకు అసలైన అర్థం ఉంటుంది."జలపల్లి నరేందర్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల విధానం వెనుకబడిన జాతుల అభివృద్ధి కోసం అని, రిజర్వేషన్లను సమానంగా అమలు చేసినప్పుడే రాజ్యాంగ సార్థకత అనుభవం ఉంటుందని అన్నారు.



## ఎం బీ బీ ఎస్ సీట్లు సాధించిన

### ఏటీఆర్ హై స్కూల్ విద్యార్థులు

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ 19 మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోనిఏటీఆర్ హై స్కూల్ లో చదువుకున్న అంకిళ్ల తనుశ్రీ కాకతీయ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వరంగల్ ,నితిన్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వనపర్తి,బేతి అర్చన అరుంధతి మెడికల్ కాలేజ్ హైదరాబాద్ నందు సీట్లు సాధించారు.ఎంబీబీఎస్ సీట్లుసాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా



సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అంజి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మాపాఠశాలనుండి 15 పైగా ఎంబీబీఎస్ సీట్లు అదేవిదంగా 2 ఎన్ఐటి సీట్లు 30 పైగా బీటెక్ సీట్లు సాధించడం సంతోషంగా ఉందనితెలిపారు.రానున్న రోజుల్లో వందకుపైగా ఎంబీబీఎస్,ఐఐటీ మరియు ఎన్ ఐ టి సీట్లు సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో. పాఠశాల ఉపాధ్యాయులు జయరాజ్ ,బలరాజ్,మహేష్,శివ కుమార్, లక్ష్మణ్,చందూలాల్,ఆంజనేయులుపిఈటిఅరుణ్,జీజీరాణి,రాఘవేంద్రమ్మ,లావణ్య,అనిత,పద్మ ,నిర్మల,సభా,శ్రీలత,జ్యోతి,మైమూద్,ఎజాస్,అన్వర్ పాల్గొన్నారు.

పట్టణానికి చెందిన బోట్ల మంజుల గారి 4 వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు కృపారాణి శాంతికుమారి,కుమారుడు బోట్ల ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,వర్ధన్ ఆశ్రమంలో చిన్న పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేసి తమ తల్లి ని స్మరించుకున్నారు.మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



# బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పోరాటం,చేస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్

మన సాక్షి గొంతుక /తెలంగాణ అశోక్ నగర్: బీజేవైఎం (భారతీయ యువజన మహాసభ) ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన






భారీ పోరాటం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొని, నిరుద్యోగులకు వెంటనే సహాయం అందించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.బండి సంజయ్ వ్యాఖ్యానిస్తూ, "నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వాలి. నిరుద్యోగ యువత ఈ సమయంలో మోసపోయింది మరియు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాజకీయ నాయకులనుంచి నిరాశ నెలకొంది" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో, బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్,పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వారు తమ హక్కుల కోసం న్యాయంగా పోరాడతామని, ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ కమిటీలలో అన్ని పార్టీలకు చోటు ఇవ్వాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన ఇందిరమ్మ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు.శనివారం రోజున జనగామ పట్టణంలోని 5వ వార్డు ఎసి రెడ్డి నగర్ లో సిపిఎం శాఖ మహాసభలు జరిగాయి.ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా టౌన్ కమిటీ




సభ్యులు పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలితలు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కనకా రెడ్డి పాల్గొన్నారు.మహాసభలకు ముందు ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకుండా సొంత పార్టీ కార్యకర్తలని కమిటీలలో చేర్చడం సరైన పద్ధతి కాదన్నారు.అన్ని రాజకీయ పార్టీలకు ప్రజాసంఘాలకు అవకాశం కల్పించి అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చే విధంగా జాబితాను తయారు చేయాలని అన్నారు.కానీ గ్రామాలలో మండలాల్లో దాని విరుద్ధంగా సొంత పార్టీ కార్యకర్తలని కమిటీలలో చేర్చడం ప్రజాపాలన ఎలా సాధ్యమవుతుందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు.జిల్లాలో ఇల్లు లేని వారు వేలాదిమందిగా ఉన్నారని వారికి న్యాయం జరిగే విధంగా కొత్తగా ఏర్పడుతున్న ఇందిరమ్మ కమిటీలు చూడాలన్నారు.ఇప్పటికైనా ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం 15 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు,ఇర్రి అహల్య,బొట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,సుంచు విజేందర్,పోతుకనూరి ఉపేందర్,పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం,బొట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో, తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది



లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,కేంద్రం నిర్వహకులకు,సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇది రైతు ప్రభుత్వం

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న
మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

ప్రజా ప్రభుత్వంలో ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్వేత వెంకన్న అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూర్ గ్రామంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన మాట మీద నిలబడి రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు,రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి , ఎండి మసూద్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, మట్టి బాలరాజు ,నీల రమేష్ ,తిరుపతిరెడ్డి, మైపాల్ రెడ్డి, యువ నాయకుడు ఎద్దు హరీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు సజావుగా జరగాలి

## నెల్లుట్ల శ్రీ రామలింగ జిన్నింగ్ మిల్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: నెల్లుట్ల లోని శ్రీ రామలింగ జిన్నింగ్ మిల్లును కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం సందర్శించి అక్కడ జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలన్నారు.పత్తి కొనుగోలు కి సంబందించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను,తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి సీసీఐ,మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రతీ పత్తి మిల్లులలో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని,అగ్ని ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్,రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద



తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.రైతులు తమ ఆధార్ నెంబర్ను ఎన్రోల్ చేసుకొని పత్తి విక్రయాలు చేసుకోవలన్నారు.పత్తి కి క్వింటాల్ కు రూ.7,521గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించిందని... బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్తో లింక్ చేసుకోవాలని... దళారులని నమ్మి మోసపోవద్దని...సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు.పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ,మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.రైతులకు పత్తి తేమ,నిబంధన ల పైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని , కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం, కొడవటూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# గుండె ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన

## పద్మ శ్రీ డా.ప్రసాదరావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:మాతృదర్శన్ ట్రస్ట్,చంపక్ హిల్స్ వారి ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక వారి సహకారంతో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ పద్మశ్రీ డా. ప్రసాదరావు నేతృత్వంలోని ప్రముఖ వైద్య బృందం కలిసి హార్ట్ హెల్త్ క్యాంపు ను నిర్వహించారు.వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 100 వరకు ఈ సేవలను అందుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన గుండె ఆరోగ్య అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.కల్నల్




భిక్షపతి మాట్లాడుతూ ప్రజలలో ఆరోగ్య చైతన్యం కొరకు మాతృదర్శన్ ట్రస్ట్ మరియు జన విజ్ఞాన వేదిక వారు చేస్తున్న కృషిని అభినందించారు.ముఖ్యముగా పద్మశ్రీ అవార్డు ప్రసాద రావు నేతృత్వంలో ఇటువంటి కార్యక్రమాలు జరగడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు.డా.ప్రసాదరావు మాట్లాడుతూ మాత్రుదర్శన్ ట్రస్ట్ వారి అభ్యర్థన మేరకు నెలకోసారి గుండె ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించడానికి నిర్ణయించామని, కరోనా తర్వాత పెరిగిన గుండె సమస్యల మీద అవగాహన పేచేవిదంగా కార్యాచరణ ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు వంశీ,అరోశ్రీ,చంద్రశేఖర్,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు,రాష్ట్ర చేకుముకి కన్వీనర్ శ్రీనాథ్,జిల్లా ప్రెసిడెంట్ రవీందర్,ప్రధాన కార్యదర్శి ఉమాదేవి,కోశాధికారి లక్ష్మణ్,చంద్రశేఖర్ రావు,రవీందర్,పకీర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు పై విద్యార్థులకు అవగాహన

## మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:

మండలంలోని వెల్దండ ఉన్నత పాఠశాల లో మూడవ శనివారం పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఐలయ్య మరియు సమక్షంలో తంగెళ్ళపల్లి వేణుమాధవ్. సూపరింటెండెంట్ జనగామ మరియు గడ్డం గణేష్ జిల్లా డిఈటి/సేఫ్టీ ఆఫీసర్,లక్ష్మీ నారాయణ రెడ్డి డిఇ, అనిల్ కుమార్ ఏడిఇ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ తరుపున వెల్దండ లైన్ ఇన్స్పెక్టర్ భూక్యా బాలు విద్యార్థుల నుద్దేశించి విద్యుత్ పొదుపు గా వాడకం మరియు ప్రమాద రహిత సమాజం కోసం మరియు ఇందన పొదుపు మరియు భవిష్యత్తు తరానికి సహజ సిద్ధమైన వనరులను అందించేందుకు అవహాగాన సదస్సు లో పాల్గొని 6 నుంచి



10 వ తరగతి వరకు గల విద్యార్థులకు అవగాహన పర్చి సందేహాలు నివృత్తి చేయడం జరిగింది.ఈసందర్భంగా విద్యుత్ శాఖ తరుపున వెంకటయ్య,యం. రాజేందర్,మోహన్ మరియు పాఠశాల ఉపాద్యాయులు.

అంజి రెడ్డి,శ్యామ్యూల్,విజయ,తిరుమల్ రెడ్డి,బాల సిద్దులు,క్రిష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి సుదర్శన్ పై దాడిని

## ఖండిస్తూ కోరుట్ల లో జర్నలిస్టుల ధర్నా



**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 19:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో గురు వారం రాత్రి “అదాబ్ హైదరాబాద్” విలేకరి సుదర్శన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ జగిత్యాల జిల్లా కోరుట్లలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్ ఆద్వర్యంలో జర్నలిస్టులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతీ ఒక్క జర్నలిస్ట్ యూనియన్ లకి అతీతంగా ఐకమత్యంతో ఉండి జర్నలిస్ట్ ల సమస్య లపై పోరాడాలని పిలుపునిచ్చారు.అలాగే సుదర్శన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ దీనికి కారణం అయిన వారిని శిక్షించి భవిష్యత్తు లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు .

# హైదరాబాద్ కు బస్సు ను వెంటనే ప్రారంభించాలి జువ్వాడి కృష్ణారావు



**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 19:**

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు ఈ మేరకు శనివారం (రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి శ్రీధర్ బాబును కూడా హైదరాబాదులోని వారి నివాసంలో కలిశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సోషల్ మీడియా ముందుండాలి

**సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కుమార్**
**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**



హైదరాబాదులోని గాంధీభవన్ లో రాష్ట్ర సోషల్ మీడియా మండల,జిల్లా,రాష్ట్ర కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సోషల్ మీడియా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సోషల్ మీడియా ముందుండాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేశారు.డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం ఈ సమావేశంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ అధ్యక్షతన జనగామ నియోజకవర్గంలో జనగామ మండల కోఆర్డినేటర్ రెడ్డబోయిన మహేష్,చేర్యాల మండల కోఆర్డినేటర్ అందె నాని బాబు,కొమురవెల్లి మండల కన్వీనర్ చింతల రమేష్,నవాజ్, గొండ్ల శ్రీనివాస్,రాకేష్ పాల్గొన్నారు.

# మిడ్జిల్ భూ అక్రమాలపై విచారణ చేయండి:

## జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ



**మన సాక్షి గొంతుక / అక్టోబర్ 19:**

మిడ్జిల్ మండలంలో భూ అక్రమాలపై సీరియస్‌గా స్పందించి, దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని విజ్ఞప్తి చేశారు. 2007లో జీపీ ప్లాట్లుగా పెట్టి విక్రయించిన భూమిని మళ్లీ వ్యవసాయ భూమిగా చూపిస్తూ రిజిష్టర్ చేయడం అన్యాయమని పేర్కొంటూ, ఈ వివాదాస్పద వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు.అక్రమాలకు సహకరించిన అధికారులను చట్టప్రకారం శిక్షించాలన్న ఆయన అభిప్రాయం. అన్యాయ చర్యలపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

# పెండింగ్ ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి


**రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఏబీవీపీ నాయకులు**
**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7524 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని,నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు.డిగ్రీ,పీజీ,ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిన్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు,ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు.ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి.మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది.ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే.డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి.ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు.విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు.ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విర్భను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు.ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల వేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,దేవునిపల్లి నితీష్,గణేష్,మండల కన్వీనర్ మహేందర్,ఉమర్,దుర్గాప్రసాద్,సాగర్,ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా

**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 19:**



విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్లి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం లో ధర్నా చేపట్టారు. అనంతరం పాదయాత్రగా వెళ్లి ముత్యాల పోచమ్మ దేవాలయం దాడిపై కోరుట్ల ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించారు.ఇట్టి కార్యక్రమం లో ఆర్. ఎస్.ఎస్ ప్రముఖులు గట్ల శివ కుమార్, చిట్యాల శివ, రొండి రవి, విశ్వ హిందూ పరిషత్ గజం రాజు, చెట్పల్లి శంకర్, బజరంగ్ దళ్ నాయకులు పల్లికొండ వెంకటేష్, రాచకొండ చందు, జయ ప్రకాష్, శివ కుమార్మరియు కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్,సుదవేని మహేష్,తిరుమల వాసు,కౌన్సిలర్, మడవేని నరేష్, బిజెపిపట్టణ మాజీ అధ్యక్షులు,చిరుమల్ల ధనుంజయ్,ఉరుమల్ల నరేష్,ఎర్ర రాజేందర్,ఒళ్ళోజ్ నగేష్, కలల్ సాయి చంద్,కంఠం శ్రీను, ఆదుర్తి రమేష్ ,ఒడ్నాల,రామారావు,జక్కుల ప్రసాద్, వడ్లకొండ శ్రీనివాస్, అమర్ నాథ్,ఓం ప్రకష్ , శ్యామ్,కట్ట శివ, వసం లోకేష్,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..